క్లుప్తంగా

కాంట్రాక్టర్‌ను తొలగించాలి

వేములవాడ: అన్యమతస్తులతో భీమేశ్వర ఆలయ అభివృద్ధి పనులు చేయిస్తున్న కాంట్రాక్టర్‌ను తొలగించాలని కోరుతూ బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఈవో రమాదేవికి శనివారం వినతిపత్రం అందించినట్లు టౌన్ ప్రెసిడెంట్ రాపెల్లి శ్రీధర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి పనుల్లో అన్యమతస్తులు చెప్పులతో పనులుచేయడం ఖండిస్తున్నామన్నారు.

నోటీసులు అందజేత

భీమేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో పనుల్లో భాగంగా అ న్యమతస్తులతో పనులు చేయిస్తున్నట్లు సో షల్ మీడియాలో రావడంతో సదరు కాంట్రాక్టర్‌కు నోటీసులు ఇచ్చినట్లు ఈవో రమాదేవి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్యమతస్తులను పనుల్లోంచి తొలగించామని, ఇలాంటి ఘటనలు పు న రావృతమైతే చర్యలు తీసుకుంటామన్నారు.

భక్తుల మనోభావాలు కాపాడాలి

అభివృద్ధి పేరుతో ఆలయ పవిత్రతకు భంగం కలిగిస్తే సహించేది లేదని విశ్వహిందూ పరిషత్ నాయకులు గడప కిషోర్‌రావు ఆరోపించారు. భీమన్న ఆలయంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో భాగంగా కార్మికులు కాళ్లకు చెప్పులేసుకొని పనులు చేయడంతో భక్తుల మనోభావాలు దెబ్బతింటాయన్నారు. వెల్డింగ్ పనులు చేపడుతున్న క్రమంలో సేఫ్టీ కోసం చెప్పులు తెచ్చుకున్నారని, కేవలం ఆలయ ఆవరణలో మాత్రమే వేసుకుంటున్నట్లు ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

చిన్నారులపై జాగ్రత్తలు తీసుకోవాలి



చిన్నారులతో మాట్లాడుతున్న లక్ష్మీరాజం

కోనరావుపేట: అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులపై జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి లక్ష్మీరాజం అన్నారు. మండలంలోని గొల్లపల్లి (వట్టిమల్ల) అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాలను శనివారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు, ప్రీస్కూల్ పిల్లలకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ సెంటర్‌లో వసతులు, సౌకర్యాలపై అంగన్‌వాడీ టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాలను సందర్శించి, తరగతి గదులను పరిశీలించారు.

ఉత్తమ సేవలతోనే గుర్తింపు

ముస్తాబాద్: ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుందని ఎంఈవో నిమ్మ రాజిరెడ్డి అన్నారు. మండలంలో చీకోడు ప్రాథమిక పాఠశాలలో ఉద్యోగ విరమణ పొందిన హెచ్‌ఎం పుట్నాల రాములు, బందనకల్‌లో హెచ్‌ఎం సత్యనారాయణ సన్మాన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఘనంగా సన్మానించారు. క్లస్టర్ హెచ్‌ఎం రాధాకిషన్ రావు, ఇంచార్జీ హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: ప్రభుత్వ ఉద్యోగులకు విరమణ తప్పనిసరి అని సీపీఎస్ జిల్లా అధ్యక్షుడు అయ్యన్న గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. వెల్జిపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోనాల లక్ష్మీనారాయణ ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం జరగగా పాల్గొని మాట్లాడారు. లక్ష్మీనారాయణ పాఠశాలకు రూ. 25వేల విలువైన కంప్యూటర్‌ను అందజేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు స్వామి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేత

వేములవాడరూరల్: అన్ని సౌకర్యాలతో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పంచాయతీ కార్యదర్శికి స్థానికులు శనివారం వినతిపత్రం అందజేశారు. మండలంలోని నాగాయపల్లిలోని ఎనిమిది వార్డులకు సంబంధించి వార్డులవారీగా ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో టాయిలెట్లు, ర్యాంపు తదితర సౌకర్యాలు లేవని, దీంతో ఎన్నికల సమయంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు.

ఎస్టీయూ కార్యవర్గం

ఎల్లారెడ్డిపేట: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో అనవసర సాంకేతిక పనులను తొలగించాలని ఎస్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మొగిలి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. దుమాలలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్టీయూ మండల కార్యవర్గం ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు. మండల అధ్యక్షుడిగా జడల ప్రశాంత్, మండల ప్రధాన కార్యదర్శిగా నట్ట అనిల్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా రాజు, కోశాధికారిగా శ్రీ నివాస్, సభ్యులుగా పల్లవి, కృష్ణకుమారి, మహి ళా ఉపాధ్యక్షురాలిగా భాగ్యలక్ష్మి, జిల్లా కార్యదర్శిగా గోపి, శ్రీకాంత్, కార్యదర్శులుగా దేవదా సు, నిర్మల, మౌలనాను ఎన్నుకున్నారు. ఎ న్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు లక్ష్మణ్, రేవోజు సదానందం వ్యవహరించారు.

డీటీఎఫ్ మండల కార్యవర్గం

బోయినపల్లి: మండల డీటీఎఫ్ 2025–26 నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఏ.ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా కే.నరేందర్‌రావు, ఎస్.శోభారాణి, డి.రఘుచారి, ప్రధానకార్యదర్శిగా కే.తిరుపతి, కార్యదర్శులుగా జీ.రాజశేఖర్, బీ.సుమలత, ఎస్.సంపత్‌కుమార్, ఆడిట్ కమిటీ సభ్యులుగా నర్సయ్య, మల్లయ్య, పీ.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులుగా జీ.జీవన్ రెడ్డి, కే.రవీందర్‌రెడ్డి, బి.శ్రీనివాస్, ఎం.పర్శరాములు, ఆర్.శ్రీనివాస్‌రెడ్డి ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా రాజేశ్వర్‌రావు, వీ. తిరుపతిలు వ్యవహరించారు.

ఒక్కో గణపతి.. ప్రత్యేకత

- వాడవాడలా గణనాథులు
- ప్రత్యేకతను చాటుతున్న నవరాత్రోత్సవాలు
- మండపాల్లో భారీ సెట్టింగ్స్‌తో అలంకరణ

సండే స్పెషల్

సిరిసిల్లటౌన్: కార్మికక్షేత్రంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది. విఘ్నాలు తొలగించే వినాయకుడి నవరాత్రి ఉత్సవాలతో విలసిల్లుతుంది. వాడవాడలా వినాయక విగ్రహాలను నిర్వాహకులు ప్రతిష్ఠించి భక్తి ప్రపత్తులతో పూజలు నిర్వహిస్తున్నారు. సేవాభావంతో ఒకరు, భక్తిభావంతో ఒకరు..అందమైన అలంకారంతో ఒకరు..మహా నైవేద్యాలతో ఇంకొకరు ఇలా ఎవరికి వారిది వినాయక ఉత్సవాల్లో విశిష్టత ఉంది. ఈయేడు వినాయక ఉత్సవాల్లో విశిష్టతను చాటుతున్న వినాయక మండపాలపై సండే స్పెషల్ కథనం..

భక్తిభావం.. సేవా దృక్పథం



నాలుగు దశాబ్దాలకు పైగా పాత పట్టణంలో రెడ్డిసంఘం వినాయక ఉత్సవం ప్రత్యేకత సంతరించుకుంటున్నాయి. రెడ్డి సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏటా భారీ విగ్రహాన్ని ప్రతిష్ఠించి, మంటపంతో పాటు వీధుల్లో రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరిస్తారు. సామూహిక వ్రతాలు, కుంకుమార్చనలు నిర్వహిస్తారు. నిమజ్జనం వరకు నిత్యాన్నదానం నిర్వహిస్తారు. పట్టణ ప్రముఖులతో పాటు నిత్యం 2వేల మంది మహాన్నప్రసాద వితరణలో పాల్గొనడం విశేషం.

నవరాత్రులూ..ఆధ్యాత్మిక కార్యక్రమాలు



ఆర్యవైశ్య సంఘం వినాయకుడి ఉత్సవాలు ఏటా భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తారు. యాభై ఏళ్లుగా నవరాత్రోత్సవాల్లో రోజూ ప్రత్యేకత చాటే ఆధ్యాత్మిక కార్యక్రమం చేపడుతారు. గరక, ఫల హారాలు, లక్ష పుష్పార్చన, బిల్వార్చన, హోమాలు, మహానైవేద్యం, రోజుకొక్క దైవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం సంఘం అధ్యక్షుడిగా కట్కం సత్తయ్య వ్యవహరిస్తున్నారు. ఇందులో దాదాపు 2వేల మంది సభ్యులు ఉండగా బయట ఎక్కడా చందాలు వసూళ్లు చేయడం లేదు.

భారీ వినాయకుడిగా



పట్టణ నడిబొడ్డున రాంభగీచా మంటప్ వినాయకుడిది ఏటా ప్రత్యేకతే. 13 ఏళ్ల క్రితం స్థానిక యువదండు 20 మందితో కలిసి ఉత్సవాలు ప్రారంభించారు. తొలుత పది అడుగుల విగ్రహంతో మొదలు పెట్టినా పట్టణంలోనే అతి పెద్ద వినాయక విగ్రహాలతో మేటిగా పేరు తెచ్చుకుంటారు. ఈ ఏడాది 28 అడుగుల మట్టి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. లంబోదరుడి జంబో లడ్డూ కూడా ఏటా రూ.లక్షకు పైగా పలుకుతుంది. ఈ ఏడాది భారీ మట్టి వినాయకుడిని నిమజ్జనం విగ్రహాన్ని ప్రతిష్ఠించిన మంటపంలోనే నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గతేడాది లంబోదరుడి లడ్డూను ఎన్‌ఆర్‌ఐ రూ.1,75,116కు దక్కించుకోవడం రికార్డుగా నిలిచింది.

అలంకారమే ప్రత్యేకత




మరో ఏడాదికి స్వర్ణోత్సవం జరుపుకోనున్న విద్యానగర్–గీతానగర్ అభివృద్ధి కమిటీ వినాయకుడికి ఏటా ప్రత్యేకతను చాటుతున్నారు. వినాయక చవితి రోజు ప్రత్యేకమైన సెట్టింగ్స్‌తో మంటపాన్ని అలంకరిస్తారు. నిమజ్జనానికి రెండ్రోజులు ముందు నిర్వహించే రోషన్స్ కార్యక్రమంలో అదిరేటి సెట్టింగ్స్ వేస్తారు. ఒక్కో ఏడాది ఒక్కో తరహా భారీ సెట్టింగ్స్ ప్రజలను ఆకట్టుకుంటాయి. నిత్యం ప్రత్యేక పూజలు, అన్నదానం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామని అధ్యక్షుడు కట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి జిందం మహేందర్ తెలిపారు.

డెబ్బై ఏళ్లుగా చందాలు లేవు



జిల్లాకేంద్రంలోని వెంకంపేట పురజన సంఘం వినాయక ఉత్సవాల్లో ప్రత్యేకత ఉంది. డెబ్బై ఏళ్లుగా సంఘం సభ్యులు చందాలు వసూళ్లు చేయడం లేదు. మాజీ కౌన్సిలర్ గుడ్ల శంకరయ్య నేతృత్వంలో ఆకాలంలోనే పురజన సంఘం ఏర్పాటైంది. అన్నికులాలు, వర్గాలకు చెందిన సభ్యులతో ఏర్పడిన సంఘం కావడంతో పురజన సంఘంగా నామకరణం చేసి ఏటా నవరాత్రోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈసంఘంలో 115 మంది సభ్యులున్నారు. చందాలు వసూళ్లు చేయకుండా సంఘానికి సంబంధించిన ఆస్తుల ద్వారా వచ్చే ఆదాయంతోనే ఉత్సవాలు నిర్వహించడం ప్రత్యేకత అని అధ్యక్షుడు ఆడెపు సత్యనారాయణ, కౌన్సిలర్ కల్లూరి రాజు తదితరులు తెలిపారు.

యాభై మూడేళ్లుగా



మార్కండేయ ఆలయ వీధుల్లోని యువకులు 1972లో శివసుతుడి ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించి మార్కండేయ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేశారు. అప్పుడు సంఘం ఏర్పాటు చేసిన వారిలో దివంగత కౌన్సిలర్ కోడం దేవేందర్, ఏరియా పెద్దలైన కుంగులేవార్ దిలీప్‌కుమార్, గుజ్జె రమేశ్, నీలి రవిందర్, మ్యాన ప్రసాద్, కొండ శ్రీనివాస్ తదితరులున్నారు. వారి ఆధ్వర్యంలో యాభైమూడేళ్లుగా ఉత్సవాలు భారీగా నిర్వహిస్తున్నారు. సంఘం ఏర్పాటు వజ్రోత్సవాలు సందర్భంగా గాంధీచౌక్ నుంచి మార్కండేయ ఆలయానికి వెళ్లే ప్రధాన దారిలో ఆహ్వానతోరణం (కమాన్) నిర్మించడం విశిష్టత సంతరించుకుంది. 84 మంది శాశ్వత సభ్యత్వాలతో చందాలు బయట వసూళ్లు వెళ్లకుండా ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. విజయదశమికి దుర్గా నవరాత్రోత్సవాలు నిర్వహిస్తూ ఆధ్యాత్మికత ప్రదర్శిస్తున్నారు.

ఓటరు జాబితాపై సమావేశం



మాట్లాడుతున్న ఎంపీడీవో రాజీవ్ మల్హోత్ర



ఎల్లారెడ్డిపేట : సమావేశమైన ఎంపీడీవో సత్తయ్య

వేములవాడఅర్బన్: వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాజీవ్‌మల్హోత్ర, తహసీల్దార్ విజయప్రకాశ్‌రావు ఆధ్వర్యంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పోలింగ్ స్టేషన్లు, ఓటర్ లిస్టు అభ్యంతరాలను తెలపాలన్నారు. నాయకులు పిల్లి కనుకయ్య, బుర్ర శేఖర్‌గౌడ్, మ్యాకల రవి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: ఓటరు జాబితా అభ్యంతరాలపై వివిధ రాజకీయ పార్టీలతో ఎంపీడీవో శంకర్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఓటర్ల జాబితాపై నాయకులు పలు అభ్యంతరాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్‌ఎస్ నాయకులు, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, బీజేపీ మండలాధ్యక్షుడు మిర్యాల్‌కార్ బాలాజీ, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: అఖిలపక్ష నాయకులతో ఎంపీడీవో కె.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటుచేశారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న, బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు, కాంగ్రెస్ పార్టీ నుంచి ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, నాయకులు మునిగెల రాజు, చుక్క రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మండల రాజకీయ పార్టీలతో ఎంపీడీవో భీమా జయశీల సమావేశం నిర్వహించారు. ఎంపీవో శ్రీధర్, కాంగ్రెస్, బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం మండల నాయకులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: పోలింగ్ కేంద్రాలు, ఓటర్ జాబితాపై రాజకీయ పార్టీల నాయకులతో అధికారులు మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో సత్తయ్య బీఆర్‌ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, రేపాక రామచంద్రారెడ్డి, సద్ది లక్ష్మారెడ్డి, ఎంపీవో జోగం రాజు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మండల పరిషత్‌లో స్థానిక సంస్థల ఎన్నికలపై అఖిల పక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఇప్పటికే ఓటరు జాబితాను అందుబాటులో ఉంచామని ఎంపీడీవో లచ్చాలు తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సురేందర్‌రావు, బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతి, పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండల పరిషత్ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో శశికళ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి ఘనంగా పూజలు



ఎల్లారెడ్డిపేట : గణనాథుడికి 54 రకాల నైవేద్యాలు సమర్పించిన మహిళలు



చందుర్తిలో కుంకుమపూజల్లో పాల్గొన్న మహిళలు

ముస్తాబాద్/కోనరావుపేట/ఎల్లారెడ్డిపేట/చందుర్తి/రుద్రంగి/ఇల్లంతకుంట: ముస్తాబాద్ మండలంలో గణేశ్ నవరాత్రోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. శనివారం వివిధ మండపాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కోనరావుపేట మండలం నిజామాబాద్‌లో మెగా యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో దోస్త్ యూత్ ఆధ్వర్యంలో మండపం వద్ద కుంకుమ పూజలు, అన్నదానం చేశారు. ఎస్సై రాహుల్‌రెడ్డిని సన్మానించారు. మార్కండేయస్వామి ఆలయంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి 54 నైవేద్యాలు సమర్పించారు. పురోహితుడు దయానంద శర్మ ప్రత్యేక పూజలు చేశారు. సంఘం అధ్యక్షుడు రాపల్లి దేవాంతం, ప్రధాన కార్యదర్శి వనం రమేశ్, ఉపాధ్యక్షుడు శ్రీరాం సుదర్శన్, గోష్కి దేవదాస్, సంయుక్త కార్యదర్శి రాపల్లి అంబదాస్, జిల్లా ఉపాధ్యక్షుడు పోతు అంజనేయులు, దైవశెట్టి సుంకివేణు, సభ్యులు సత్యనారాయణ, దుంపేటి శ్రీధర్, పోతు గౌతం పాల్గొన్నారు. రుద్రంగి మండలకేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ గణనాథుడికి పూజలు నిర్వహించి చందుర్తి మండలకేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద కుంకుమపూజ నిర్వహించారు. చందుర్తి మండలకేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో మహిళలు కుంకుమపూజలు నిర్వహించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని వాటర్‌ట్యాంక్ వద్దగల యంగ్ లయన్స్ క్లబ్ వారు పూజలు నిర్వహించారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

బోయినపల్లి: ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్, పూర్వ జిల్లా అధ్యక్షుడు ఏ. రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వి.తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంకట్రావుపల్లి హైస్కూల్‌లో శనివారం డీటీఎఫ్ మండల శాఖ సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న డీఏలు, పెండింగ్ బిల్లులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలన్నారు. రెగ్యులర్ ఎంఈవోలు, డీఈవోలను నియమించాలని కోరారు. జిల్లా కౌన్సిల్ సీనియర్ బాధ్యులు ఏ.ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ నగర్ వాసులకు ఓటుహక్కు కల్పించండి



ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న రాజన్న

తంగళ్లపల్లి: స్థానిక ఎన్నికల్లో కేసీఆర్ నగర్ వాసులకు ఓటు హక్కు కల్పించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారా యణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం రాజన్న మాట్లాడుతూ.. కేసీఆర్‌నగర్‌లో 1300 మంది ఓటర్లు ఉన్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో ఓటుహక్కు కల్పించి ప్రత్యేకంగా 196 నంబర్ పోలింగ్ బూత్ కేంద్రం ఏర్పాటుచేశారని గుర్తుచేశారు. కానీ స్థానిక ఎన్నికల్లో మాత్ర వారికి ఓటుహక్కు లేకుండా పోయిందన్నారు. కేసీఆర్ నగర్‌ను ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేయాన్నారు.

చందాలతో అంత్యక్రియలు



రమేశ్ (ఫైల్)

ముస్తాబాద్: ఖరీదైన వైద్యం చేయించుకునే స్తోమత లేక ఓ కూలీ చికిత్స పొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని తెర్లుమద్దికి చెందిన దాదాగారి రమేశ్ (45) రెండేళ్ల క్రితం దుబాయ్ నుంచి వచ్చాడు. ఏడాదిన్నర క్రితం పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యాడు. పెద్ద కుమార్తె పెళ్లికి చేసిన అప్పులు తీర్చే మార్గంలేక ఎకరం భూమి అమ్మాడు. తీవ్ర అస్వస్థతకు గురైన రమేశ్‌ను సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతిచెందాడు. మృతుడికి భార్య బాల్‌లక్ష్మి, ముగ్గురు కూతుళ్లు, కుమారుడు ఉండగా కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. చేతిలో చిల్లిగవ్వ లేకపోవడంతో గ్రామస్తులే చందాలు పోగుచేసి అంత్యక్రియలు ని ర్వహించారు. తల్లిదండ్రులు నర్సయ్య, అంజమ్మ, మేనత్త సత్తమ్మ కూడా పక్షవాతంతో మంచానికే పరిమితమయ్యారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీసర్పంచ్ కృష్ణ కోరారు.



గంభీరావుపేట: గంభీరావుపేట మండలకేంద్రంలో ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రం ఎదుట అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. వర్షపు నీరు అక్కడే నిలిచి ఉండడంతో ఆస్పత్రికి వచ్చే వారికి ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి : వినిల్‌రెడ్డి పంచాయతీ ఈవో, సెల్ : 9553998124

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

యూరియా కొరత కాంగ్రెస్ వైఫల్యమే



వల్లంపట్లలో పర్యటిస్తున్న రసమయి బాలకిషన్

ఇల్లంతకుంట: యూరియా కొరత కాంగ్రెస్ వైఫల్యమేనని బీఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మండలంలోని వల్లంపట్లలో శనివా రం కార్యకర్తలతో కలిసి పర్యటించారు. రాష్ట్రంలో యూరియా బస్తాలు దొరకకున్నా మద్యం ఏరులై పారుతుందని, రైతులు యూరియా బస్తాలు అడిగితే లాఠీలతో కొట్టిస్తున్నారన్నారు. యూరియా కోసం సొసైటీలు, ఫెర్టిలైజర్ షాపుల ముందు చె ప్పులు, పాస్‌బుక్స్ క్యూలో పెట్టడం విడ్డూరమన్నా రు. బీఆర్‌ఎస్ పాలనలో రైతులకు ఎన్నడూ యూరియా కష్టాలు రాలేదన్నారు. రైతులకు బోనస్, రుణమాఫీలో, సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి, వెంకట నర్సింహారెడ్డి, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దహనం



ముస్తాబాద్‌లో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



గంభీరావుపేటలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

ముస్తాబాద్: బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బేషరతుగా క్షమాపణ చెప్పాలని బీజేపీ మండల అధ్యక్షుడు సొల్ల క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. మండలకేంద్రంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. ఇక్కడ అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గోపికృష్ణ, శ్రీనివాస్‌రావు, రమేశ్‌రెడ్డి, మీస శంకర్, నరేశ్, కార్తీక్‌రెడ్డి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: ప్రధానమంత్రి మోదీ మాతృమూర్తిపై రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ మండలకేంద్రంలో బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఇక్కడ మండల శాఖ అధ్యక్షుడు కోడె రమేశ్, మాజీ అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు వాజీద్ హుస్సేన్, మల్లేశ్‌యాదవ్, విగ్నేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్‌రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మండెపల్లి చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేపీ నాయకులు కోల ఆంజనేయులు, కాసుగంటి రాజు రావు, ఇటుకల రాజు, వినయ్ యాదవ్, ఆశీర్వాద్, కాశిచరణ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని సిరిసిల్ల –కామారెడ్డి ప్రధాన రహదారిపై పాత బస్టాండ్‌లో కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి దాసరి గణేశ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు చందుపట్ల లక్ష్మారెడ్డి మాట్లాడారు. బీజేవైఎం జిల్లా కార్యదర్శి మానుక కుమార్, నాయకులు యాదగిరి, కిరణ్ నాయక్, రంజిత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగి: బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు కర్ణపత్తుల వేణు ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం చేసేందుకు యత్నించారు. బీజేపీ మండల మాజీ అధ్యక్షుడు అల్లూరు అశోక్ రెడ్డి, ఉపాధ్యక్షుడు గండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శులు మల్యాల శ్రీనివాస్, దర్శనపు లింగయ్య, కార్యదర్శి లౌడియా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రధాని మోదీ మాతృమూర్తిని రాహుల్‌గాంధీ దూషించడం పార్టీ కుసంస్కారానికి నిదర్శనమని బీజేపీ మండల అధ్యక్షుడు ఎడపల్లి పరశురామ్ పేర్కొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. అనంతరం ఆందోళన చేపట్టారు. కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహచారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, రాజూరి కిరణ్, జువ్వెంతుల శ్రీనివాసరెడ్డి, సుంకపాక ప్రభు, రాజు పాల్గొన్నారు.

గుండెపోటుతో రైతు మృతి



చంద్రారెడ్డి (ఫైల్)

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌కు చెందిన వంగ చంద్రారెడ్డి (55) అనే రైతు శనివారం గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామస్తులు తెలిపిన వివరాలు.. చంద్రారెడ్డి వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. పొలం నుంచి వచ్చిన చంద్రారెడ్డి ఇంట్లో కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు వెంటనే మండలకేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడికి భార్య లక్ష్మీ, కుమారుడు శ్రీనివాస్‌రెడ్డి, కూతురు రేఖ ఉన్నారు. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పార్టీ మండల అధ్యక్షుడు వరుస కృష్ణహరి, రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కొండాపురం బాల్‌రెడ్డి, నాయకులు పరామర్శించారు.

విద్యుత్‌షాక్‌తో ఒకరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన అంగూరు సాగర్ సాగర్ పెయింటింగ్, టైల్స్ వర్క్ పనులు చేస్తుంటాడు. పనులు చేస్తున్న క్రమంలో సాగర్ విద్యుత్‌షాక్‌కు గురయ్యాడు. తీవ్రగాయాలు కావడంతో సాగర్‌ను ఆస్పత్రికి తరలించారు. సెస్ డైరెక్టర్ కృష్ణహరి సెస్ సిబ్బందితో మాట్లాడి వివరాలు సేకరించారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



తంగళ్లపల్లి: స్థానిక ఎన్నికల్లో బీఆర్‌ఎస్ సత్తా చాటాలని, గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న అన్నారు. శనివారం మండలకేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండలస్థాయి నాయకుల సమావేశం నిర్వహించారు. పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. పార్టీ మండల ఇన్‌చార్జి గుండ్లపెల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ పడిగెల మానస, మాజీ జెడ్పీటీసీ కోడి అంతయ్య, సింగిల్‌విండో వైస్ చైర్మన్ వెంకట రమణా రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, నాయకులు పడిగెల రాజు, రామాగౌడ్,జగత్, తదితరులు పాల్గొన్నారు.